# వేద విదులు

శ్రీ బులుసు వేంకటరమణయ్య

ప్రాచ్య సంస్కృతినీ, వేదశాస్త్రాలనూ పోషించడమూ, వాటి ప్రచారానికి పూనుకోవడమూ తమ ధర్మమని జమీందారులూ, రాజులూ, మహారాజులూ, భూస్వాములూ తలచే రోజులవి! ఇప్పుడంటే అంతా తారుమారయిపోయింది గాని గత శతాబ్దంలోనూ, యీ ఇరవయ్యో శతాబ్దం ప్రారంభంలోనూ కూడా వేదపరీక్షలూ, శాస్త్రపరీక్షలూ మామూలుగానూ, ప్రాంతీయాలుగానూ జరగడమూ, వాటిలో కృతార్థులైనవారిని సత్కరించడమూ జరుగుతూ ఉండేది.

ఇది గత శతాబ్దం చివర జరిగిన సంగతి!

అప్పటి విజయనగర ప్రభువులైన శ్రీ ఆనందగజపతి మహారాజులుంగారు వేదవిద్యనూ, శాస్త్రవిద్యనూ పోషిస్తూ, వాటి అభివృద్ధికి అన్నివిధాలా దోహదం ఇచ్చేవారు. వారి హయాంలో వేదపాఠశాల, శాస్త్రపాఠశాల సక్రమంగా విజయనగరంలో జరిగేవి.

వేదవిద్య అభివృద్ధి పొందడానికి విద్యాపరీక్షలు జరపడం ఒక నియమంగా ఏర్పాటు జరిగింది. వేదాలలో కృష్ణయజుర్వేదమే ప్రచారంలో ఉండడమును బట్టీ, వేదాధ్యయనం అంటే కృష్ణయజుర్వేదాధ్యయనం అనే ప్రసిద్ధి కూడా ఏర్పడింది.

అప్పుడు గంజాం, విశాఖపట్నం జిల్లాలలో వేదం నేర్చుకోదలచినవారు పల్లెటూళ్ళకు పోయి, గురుకులవాసం చేసి నేర్చుకునేవారు. సాధారణంగా క్రమాంత స్వాధ్యాయమే జరిగేది. జటా, ఘనం చెప్పుకునేవారూ, అందులో ఆరితేరినవారూ చాలా తక్కువ. క్రమాంత స్వాధ్యాయం ముగించినవారు కూడా చాలా తక్కువే! ప్రారంభంలో చాలామంది వుండినా, మధ్యలో మానివేసినవారూ ఎక్కువగా వుండేవారు. ఇలా జీర్ణావస్థలో వున్న వేదాన్ని ప్రచారంలోకి తేవడానికే పరీక్షలంటూ ఏర్పాటయినవి.

విజయనగరం కోటగోడలో కోటకు ప్రక్కగా వున్న నందూరి వెంకమ్మగారి కోవెల మండపంలో వేదపరీక్ష జరపడానికి ఏర్పాట్లు జరిగాయి. క్రమాంత స్వాధ్యాయం చేసినవారే పరీక్షలో పాల్గొనవలెననీ, పరీక్షలో ఈ తీరుగా నెగ్గిన ముగ్గురు విద్వాంసులకు—ఒకటి, రెండు, మూడు పారితోషికాలు ఇవ్వబడుతాయనీ చాలా వ్యవధి ఉండగానే ప్రకటించబడినది.

పరీక్షా దినానికి రమారమి అరవైమంది వేదవేత్తలు ఉభయజిల్లాలనుంచీ వచ్చారు. అప్పట్లో గిట్టుబాటు వుండదనే కారణం చేతనో—లేక పరీక్ష గంజాం—విశాఖజిల్లాల వారికే అనే అభిప్రాయం చేతనో ఏమో మిగిలిన జిల్లాల వారు పరీక్షకు రావడం లేదు.

విద్యావయోవృద్ధులైన ఒక వేదవేత్త పరీక్షాధికారిగా నియమించబడ్డారు. క్రమమూ, స్వరమూ తప్పకుండా వుండడంతో పాటు కంఠంయొక్క శ్రావ్యత కూడా ముఖ్యంగా గమనింపబడుతుందని ముందుగానే హెచ్చరిక చేయబడినది. విద్వాంసులు నమోదు చేసుకున్న చిట్టా ననుసరించి పేర్ల వరుసలో పిలిచి అభ్యర్థులను పరీక్షాధికారి పరీక్షించసాగారు.

పరీక్ష యిచ్చినవారిలో చాలామంది క్రమాంతస్వాధ్యాయం చేసి, విద్యార్థులకు అధ్యాపన చేస్తూ వుండడంవల్ల ఏ మూలను ప్రశ్నించినా వారికి కొట్టిన పిండే అయింది. పూర్తి కానివారు మాత్రం మొదటి ప్రశ్నలోనే దిక్కులు చూచారు; కాని కంఠ శ్రావ్యతను గమనిస్తే మాత్రం అయిదారుగురి కంటే ఎక్కువవుంది తేలలేదు. అందులోనూ ముగ్గురు సోదరుల కంఠం మరీ శ్రావ్యమై అందర్నీ ఆకర్షించింది. వారిలో ఒకాయన వెంకటావధాని; రెండవ ఆయన త్రిపురాంతకావధాని; మరొకాయన సీతారామావధాని.

వీరు ముగ్గురూ వేర్వేరు సమయాల్లో పరీక్ష చెయ్యబడ్డారు. అయినా పరీక్షాధికారి ఇచ్చిన గుణాలను బట్టి ఈ ముగ్గురూ క్రమంగా—మొదటి, రెండవ, మూడవ బహుమానాలకు అర్హులని నిర్ణయం జరిగింది. "ఈ నిర్ణయం గురించి ఎవరికైనా ఆక్షేపణ ఉంటే తెలుపవచ్చును" అని పరీక్షాధికారి ప్రశ్నించాడు. ఎవ్వరూ ఆక్షేపణ తెలుపలేదు.

"కాని ఒక మనవి. సోదరులు ముగ్గురూ కలిసి ఒకసారి కోర్డిగా వేదపారాయణం చేస్తే వినాలనే కుతూహలం సభ్యులలో చాలామందికి ఉన్నది. మా ప్రార్థనగా పరీక్షాధికారులు సోదరత్రయాన్ని కోరగలరని నమ్ముతున్నాము" అని ఒకరు పలికేసరికి అందరూ ఆ కోరికనే సమర్థించారు.

తర్వాత ఆ సోదరులు ముగ్గురూ అతి శ్రావ్యంగా—ఒక్క గొంతుకనుంచి వెలువడినట్టుగా వేదపారాయణం చేసి సభ్యులను ముగ్ధులను చేసి, తమ తమ బహుమానాలు గ్రహించి వెళ్ళిపోయారు.

మూడు పారితోషికాల్లోనూ ఒక్కటీ కూడా యితరులకు దక్కకుండా ఒక్క కుటుంబంలోని సోదరులే తీసుకుని వెళ్ళిపోయినందుకు కొందరికి కష్టం అనిపించింది. కాని సభలో కాకుండా సభను విడిచి వెళ్ళిపోయిన తర్వాత—వాళ్ళలో కొందరు గుసగుసలాడుకోవడంబట్టే యిలా ఊహించడానికి వీలు కలిగింది.

*

మరొక సంవత్సరం జరిగింది. మళ్ళీ వేద పరీక్షాదినం వచ్చింది. ఈ సారికూడా అరవైమందికి పైగా వేదవిద్వాంసులు వచ్చారు. గత సంవత్సరం పరీక్షయిచ్చి బహుమానాలు గ్రహించిన సోదరత్రయం కూడా వచ్చి కూర్చున్నారు. చాలామందికి పరీక్షాదినం ఫలానారోజు అని ముందుగా తెలియక పోవడంచేత వారి పేర్లు పద్దుకు ఎక్కలేదు. పద్దులో పేర్లున్నవారు పదిమంది మాత్రమే! వారి పరీక్ష పూర్తి అయినా—పద్దు పడని వారుకూడా పరీక్షలో పాల్గొనవచ్చునని పరీక్షాధికారి తెలియజేశారు. చాలా మందికి పరీక్షాదినం ముందుగా తెలియక పోవడంచేత గడువు లోపుగా వారు పేర్లు యివ్వలేక పోయారనీ, అందువల్లనే యిలా చెప్పవలసి వచ్చిందనీ ఆయన తెలియజేశారు.

తర్వాత కొందరు విద్వాంసులు పరీక్షించబడ్డారు. ఆ అభ్యర్థులలో సోదరత్రయంలోని వెంకటావధానుగారు నిలబడడం చూసి సభ్యులాశ్చర్యపోయారు.

సోదరత్రయం సభకు వచ్చినట్లు, అందరికీ తెలుసును. అయినా వారు గతసంవత్సరం పరీక్షలో నెగ్గినందువల్ల యీ యేడు ప్రేక్షకులుగా మాత్రమే వచ్చి వుంటారని అందరూ అనుకున్నారు; కాని ఆ సోదరుల్లో జ్యేష్ఠుడే అభ్యర్థిగా నిలవడంతో అందరికీ గుండెల్లో రాయి పడింది.

అప్పుడు ఒక సభ్యుడు 'వెంకటావధానులుగారు గత సంవత్సరం పరీక్ష యిచ్చారు కదండీ!' అని అధికారిని ప్రశ్నించాడు.

వెంకట—పరీక్ష యిచ్చిన సంగతి వాస్తవమే! కాని గత సంవత్సరం పరీక్ష ఇచ్చినవారు యీయేడు యివ్వకూడదని నిబంధన యేదన్నా వుంటే అధికారులు సెలవివ్వాలి.

అధి—అలాంటి నిబంధన యేదీ వున్నట్లు లేదు.

వెంకట—అయితే నన్ను మళ్ళీ పరీక్షించడానికి అభ్యంతరం వుండకూడదు.

మరొక సభ్యుడు—నిబంధన లేకపోతే లేకపోవచ్చు. కాని ఆచార పద్ధతిని గమనించాలి. ఒకసారి పరీక్షలో కృతార్థులైన వారు మళ్ళీ పరీక్షకు రావడం పద్ధతి కాదు.

వెంకట—పద్ధతి అవునో కాదో మనం నిర్ణయించలేము. అధికారులే నిర్ణయించాలి: మరొక సంగతి. గత సంవత్సరం కృతార్థుల మయ్యాను కదా అనే ధీమాకొద్దీ అధ్యయనం పట్ల ఉపేక్ష వహించి వుండవచ్చును గదా! ఎప్పుడూ అధ్యయనం చేస్తూ వుంటేనే గాని వేదవాక్కు నిలవదుకదా! మేము ఉపేక్ష వహించామా, గ్రంథం ఉపస్థితిలో వుందో లేదో పరీక్షించవలసినదేగదా! ఒకవేళ మాకు గ్రంథం ఉపస్థితిలో ఉన్నదనీ మాకు పరీక్ష అనవసరమనీ సభ్యులు తలచే పక్షంలో మాకు వార్షికం అయినా ఏర్పాటు చెయ్యాలి. అటు వార్షికమూ ఏర్పాటు చెయ్యక, యిటు పరీక్షకూ రానివ్వక చిక్కు పెట్టడం ధర్మమేనా ఆలోచించండి.

అధి—అయ్యా! వెంకటావధానిగారూ! మీరు చెప్పినది బాగానే వున్నది. మీ వంటివారికి వార్షికం ఏర్పాటు చెయ్యడం న్యాయమే! కాని యీ సదస్సులో పరీక్షింపబడ్డవారికే బహుమతి యిస్తాము గాని, వార్షికం యిచ్చే పద్ధతి లేదు. దానికి తగిన ధనమూ లేదు. గత సంవత్సరం పరీక్ష యిచ్చారా, లేదా అనే ప్రశ్న లేదు. ఇందులో అందరికీ ప్రవేశం వున్నది. మీరు పరీక్ష ఇవ్వడానికి మా అభ్యంతరం లేదు.

సభ్యులెవ్వరూ నోరెత్తలేక పోయారు.

వరసగా సోదరత్రయంలోని ముగ్గురూ పరీక్ష యిచ్చి, కృతార్థులై, బహుమానాలు తీసుకొని వెళ్ళిపోయారు. తక్కిన వారు చిన్నబుచ్చుకున్నారు.

★

మరొక సంవత్సరం గిర్రున తిరిగి వచ్చింది.

వేదపరీక్షాదినం సమీపించింది. ఈ పరీక్షా దినం సోదరత్రయానికి తెలియకుండా వుండ వలెనని పెద్దలందరూ ప్రయత్నించారు.

"ఎవ్వరికీ తెలుపము" అని ప్రమాణం చేసి మరీ వెళ్ళారు—వేదవేత్తలకే యీ పరీక్షా దినం తెలుపబడింది. ఈ విధంగా ఏర్పాటైన పరీక్షా దినాన్ని తెలుసుకున్నారు.

"ఈ యేడు వేదపరీక్ష వుండదు" అని కొందరు ప్రచారం చేశారు కూడాను. అయినా యథాప్రకారం సోదరత్రయం—పరీక్షకు వెడదామనే సన్నాహంతోనే వున్నారు.

పరీక్షాదినం వచ్చింది.

ఆ నాడు అహోరాత్రులకే కన్న ఇతర తెనాలికి రాకపోకలకు బస్సులు కూడా లేకుండా కట్టుదిట్టాలు చెయ్యబడినవి. పరీక్షా కేంద్రం కూడా సందర్భం వెంకట్రామయ్య గారింట్లో కాక అయ్యగారి వీధి చివర వున్న వేణుగోపాలస్వామి మఠంగా నిర్ణయించబడింది.

ఈసారి పరీక్షాధికారి కూడా మారారు. అతని దృక్పథం వేరు. ఏవిధంగా నయినా వేద ప్రచారం జరిగే పద్ధతి అతనికి నచ్చుతుంది.

అనాడు ఉదయం సోదరత్రయమూ అయ్యగారి వీధి చివరనున్న ఆంజనేయస్వామి గుడి దగ్గర కూర్చున్నారు. అప్పుడే ముందు వెంకటావధాని వెళ్ళి ఆ వీధి చివరనే ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో కూర్చుని ఆ దారిని పోతూ "ఈనాడెక్కడండీ వేదపరీక్ష జరిగేది?" అని వెంకటావధాని గారితో అన్నారు.


"మాకు ఆ సంగతి తెలియదు"

"నిన్న రాత్రి ఆలయానికి వచ్చిన యిద్దరు వేదవేత్తలు కొత్తగా చెప్పుకుంటూ వుంటే విన్నానులెండి. ఈయేడు కూడా క్రొత్త పద్ధతులలో జరిగేటట్లున్నది. స్థలం కూడా మార్చి వేశారట!"

"ఎక్కడేమిటి పరీక్ష జరిగేది?"

వాటర్ ప్రూఫ్, సెల్ఫ్ వైండింగ్ మరియు
దినములమీద తారీఖును చూపును

ఒక వాచీలో సుందరమైన ఆకారము సరియైన సమయము కంటె యింకా ఎక్కువ మీకు కావాలన్న, ట్యూడర్ ప్రిన్స్ ఆయిస్టర్ డేట్ లేక అదే తరగతిదైన ప్రిన్సెస్ ఆయిస్టర్ డేట్‌ను చూడండి. వీని యంత్రములు నీరు, దుమ్ము, ధూళి మరియు చెమటలనుండి శాశ్వతముగ సురక్షితమైనవి. రోలెక్స్ వారిచే పేటెంట్ చేయబడి వక్కాణించబడిన 'రోటారు' మరలతో యివి వాటంతటవే కీ యిచ్చుకొనును. అంతేకాక, యీ రెండూ తారీఖును దినములమీద వాటంతటవే స్పష్టముగ చూపును.



R-738

అవి రోలెక్స్ తయారులు

రోలెక్స్‌వారి మిక్కిలి ఖచ్చితమైన వాచీలను తయారుచేయు అద్భుతత్త్వపు అనుభవము ట్యూడర్ వాచీలలో ప్రతిఫలించుచున్నది. మావద్దనున్న అన్నిరకముల ట్యూడర్ వాచీలను వచ్చి చూడండి. మీరు రాలేకపోతే వాటి బొమ్మలుగల చిన్న పుస్తకము పంపెదము.

ట్యూడర్
వాచీలు
జెనీవా (స్విట్జర్లండ్)లో
తయారైనవి

దక్షిణ ఇండియాలో ఏకైక డిస్ట్రిబ్యూటర్లు:
మెస్సర్స్ పి. ఆర్ అండ్ సన్స్ లిమిటెడ్,
మౌంట్ రోడ్, మద్రాసు